క్లుప్తంగా

కౌతాళం- ఎరిగేరి రోడ్డుకు మహర్దశ

- రూ. 2.5 కోట్లతో రోడ్డు పనులు


కౌతాళం-ఎరిగేరి రోడ్డు

కౌతాళం: మండల కేంద్రమైన కౌతాళం నుంచి ఎరిగేరి గ్రామం వైపునకు 2.5కోట్లతో తారు రోడ్డు పనులు చెప డుతున్నట్లు ఆర్ అండ్‌బీ ఏఈ సాయి సురేష్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2018లో రోడ్డు వేయగా ప్రస్తుతం 6 కి.మీ. మేర తారురోడ్డు దెబ్బతినడంతో జనరల్ నిధుల నుంచి రూ.2.5 కోట్లు మంజూరు కావడంతో రెండు రోజుల నుంచి పనులు చేపట్టినట్లు చెప్పారు. మరో రెండు రోజుల్లో పనులు పూర్తవుతాయ న్నారు. గుంతలమయంగా ఉన్న రోడ్డుకు మర మ్మతులు చేపట్టడంతో వాహనదారులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

కోసిగి: మండలంలోని జంపాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు డ్రాయింగ్, ఆర్ట్ పోటీల్లో ప్రతిభ చూపారని హెచ్ఎం బందేన వాజ్, డ్రాయింగ్ ఉపాధ్యాయుడు అక్బర్ బాషా తెలిపారు. బుధవారం పాఠశాలలో విద్యార్థినులు సాధించిన మెడల్స్‌ను పీఎంసీ చైర్మన్ బాషా సమ క్షంలో అందజేసి అభినందించారు. వారు మాట్లా డుతూ రంగోత్సవం సెలబ్రేషన్ పోటీల్లో ముం బయి సంస్థ నిర్వహించిన డ్రాయింగ్ ఆర్ట్ పోటీల్లో పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థు లకు 10 గోల్డ్ మెడల్స్, 10 సిల్వర్ మెడల్స్, ఒక మెమెంటో వచ్చిందని చెప్పారు.

ఇద్దరిపై చీటింగ్ కేసు నమోదు

ఆదోనిరూరల్: హొళగుంద మండలం ఇంగళ దహాల్‌కు చెందిన మస్తానీ, వెంకటసాయిక్రిష్ణ లపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు తాలూకా ఎస్ఐ మల్లిస్వామి బుధవారం విలేకరులకు తెలిపారు. ఆదోని మండలం విరుపాపురం గ్రామానికి చెందిన లోకనాథ్ అనే వ్యక్తికి ఆదోనిలో వెంచర్‌లో ప్లాట్ ఇస్తామని చెప్పి మస్తానీ, వెంకటసాయిక్రిష్ణ రూ.10 లక్షలు తీసుకున్నారు. అయితే వాళ్లు ఎలాంటి ప్లాట్లు చూపించకపోవడంతో తమ వద్దకు వచ్చి బాధితుడు లోకనాథ్ ఫిర్యాదు చేశాడని చెప్పారు. ఈ మేరకు మస్తానీ, వెంకటసాయిక్రి ష్ణలపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

క్రీడాదుస్తుల అందజేత

కోసిగి: మండలంలోని తుంబిగనూరు గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు క్రీడాదుస్తులను అందజేశారు. బుధవారం గ్రామంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తరఫున సర్పంచ్ వారం ఈరన్న క్రీడకారులకు దుస్తులను పంపిణీ చేశారు. మార్చి 12, 13వ తేదీల్లో మహ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు గ్రామ క్రికెట్ క్రీడాకారులు ధోని లయన్ జట్టు 12 మం ది సభ్యులకు క్రీడాదుస్తులు అందజేశామని చెప్పారు. వారం ఉరుకుందప్ప, చిన్న రాజు, ఉస్మాన్ ఉన్నారు.

ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించుకోండి

చిప్పగిరి: జగనన్న కాలనీలలో ఇళ్ల స్థలాలు పొం దిన లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ సూచించారు. ఆయన బుధవారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ లబ్ధిదారులు స్థానిక గ్రామ సచి వాలయానికి వెళ్లి తమ పేరిట ఇంటి స్థలాన్ని రిజి స్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ ద్వారా స్థలంపై సంపూర్ణ హక్కులు లభిస్తాయని వివరించారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

దేవనకొండ: మండలంలోని మాచాపురం గ్రామ పరిసర ప్రాంతాల్లో బుధవారం నాటు సారా స్థావరాలపై దాడులు చేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో నాటుసారా స్థావరంపై దాడులు చేసి 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వం సం చేశామన్నారు. నాటుసారా తయారీ దారులు తమ రాకను గమనించి పరారైనట్లు చెప్పారు. వారిని త్వరలోనే పట్టుకుంటామ న్నారు. నాటుసారా తయారీ, అమ్మకాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేస్తామన్నారు. దాడుల్లో కానిస్టేబుళ్లు భాస్కర్, ప్రతాప్ తదిత రులు పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలపాలి

మద్దికెర: స్థానిక రైల్వేస్టేషన్‌లో గతంలో నిలుపు దల ఉన్న ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపేలా చర్యలు తీసుకోవాలని కేపీఆర్ మైత్రి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రామ్మోహన్, ఆపద్బంధు సేవా సమితి అధ్యక్షుడు చొక్కా సునీల్ కుమార్ గుంతకల్లు డీఆర్ఎం వినీత్‌సింగ్‌ను కలిసి వినతిపత్రం అం దజేశారు. వారు మాట్లాడుతూ మద్దికెరలో గతంలో విజయవాడ- హుబ్లీ, హౌరా- వాస్కో డిగామా, కాచిగూడ- బెంగళూరు రైళ్లు నిలు పుదల ఉండేదన్నారు. కరోనా సమయంలో స్టాపింగ్ తీసివేశారని, తగిన చర్యలు తీసుకొని స్టాపింగ్ పునరుద్ధరించాలని కోరారు.

సర్కారు స్కూళ్లలో డిజిటల్ చదువులు

- కార్పొరేట్‌కు దీటుగా సౌకర్యాలు
- పాఠశాలల్లో ఎల్ఈడీల ద్వారా పాఠాలు
- 270 మంది విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ
- అర్థంకాని పాఠ్యాంశాలను మళ్లీ మళ్లీ చూసుకునే అవకాశం


ఐఎఫ్‌పీల ద్వారా విద్యాబోధన అందిస్తున్న ఉపాధ్యాయిని

ఆదోని సెంట్రల్: ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్‌కు దీటుగా డిజిటల్ విద్యాబోధనకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బట్టీ విధానానికి స్వస్తి చెబుతూ ప్రాక్టికల్ విధానంలో విద్యార్థులకు విద్యా బోధనను అందిస్తున్నారు. పాఠశాలలకు ఎల్ఈ డీలను, 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ కంటెంట్ కంటెంట్ కలిగిన ట్యాబ్‌లను అం దించింది. విద్యార్థులు ఇంటి వద్దనే ఆడియో, వీడియోల ద్వారా పాఠాలను వినేందుకు అవకాశం కల్పించారు.

ట్యాబ్‌లతో పాటు యాక్సిసిరీస్

ఆదోని నియోజకవర్గంలో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 270 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ట్యాబ్ లతో పాటు యాక్సిసిరీస్, ఓటీజీ కనెక్టర్స్, అడా ప్టర్స్, 64 జీబీ ఎస్‌డీ కార్డులను ఇవ్వనున్నారు. పాఠాలు చెప్పే టీచర్లకు సైతం ట్యాబ్‌లను అంది చారు.

ట్యాబ్‌లోలలో యాప్స్ ఇలా

ట్యాబ్‌లలో విద్యార్థులకు అవసరమైన 7 రకాల యాప్‌లను అందుబాటులో ఉంచింది. వైఫై మేనేజ ర్‌తో పాటు డిక్షనరీ, బైజూస్ కంటెంట్, డులింగో యాఫ్, ఏపీ ఈ- పాఠశాల వంటి యాప్‌ల ద్వారా విద్యార్థులకు ఆడియో, వీడియోల ద్వారా విద్యను అందించే విధంగా ట్యాబ్‌లను రూపొందించారు.

- **బైజూస్ యాప్:** ట్యాబ్‌లలో బైజూస్ కంటెంట్ యాప్ ద్వారా 4వ తరగతి నుంచి ఇంటర్మీ డియెట్ వరకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన పాఠాలు అందులో ఉంటాయి. ప్రీలోడేడ్ కంటెం ట్‌తో పాటు 64 జీబీ కంటెంట్ అందుబాటులో ఉంచడంతో ఆఫ్‌లైన్‌లోనూ వీడియోలు వినే సదుపాయాన్ని కల్పించారు. చిన్న చిన్న పరీక్షల ద్వారా విద్యార్థుల్లో అవగాహనా సామర్థ్యాన్ని పెంచుకునేందుకు బైజూస్ ప్రీమియం యాప్ ఎంతగానో దోహదపడుతుంది.
- **వైఫై మేనేజర్:** పాఠశాల పరిసరాల్లోకి వచ్చిన వెం టనే ట్యాబ్‌ను ఆన్ చేస్తే ఆటోమెటిక్‌గా ఓపెన్ అవుతుంది. పాఠశాలల్లో ఇంటర్నెట్ సదుపాయం ఉంటే ఆన్‌లైన్‌లో పాఠాలు వినేందుకు, వీడియో పాఠాలను చూసేందుకు వీలవుతుంది.
- **డిక్షనరీ యాప్:** విద్యార్థులు ఇబ్బంది పడకుండా వారు ఆంగ్లం నేర్చుకునేందుకు డిక్షనరీ ఎంత గానో ఉపయోగపడుతుంది. ప్రభుత్వ ప్రభుత్వం పాఠశాలలో ఇంగ్లిషు మీడియం విద్యను అమలు చేస్తుంది. విద్యార్థులు పదాల అర్థాలకు ఇబ్బంది పడకూడదని ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీని అందించింది. అదే డిక్షనరీని ట్యాబ్‌లో చూసుకునేందుకు కూడా చక్కగా ఉపయోగపడుతుంది.
- **స్విఫ్ట్ చార్ట్:** విద్యార్థులకు ఇది ట్యూటర్ మాదిరిగా పని చేస్తుంది. ఇంటి దగ్గర చిన్న చిన్న అసైన్‌మెం ట్స్, ప్రాజెక్టులు, పూర్తి చేసేందుకు స్విఫ్ట్ చార్ట్ బాగా ఉపయోగపడుతుంది. ఒక వేళ ఎద్దైనా ఒక పాఠ్యంశం అర్థం కాకపోతే తిరిగి ఆ అంశాన్ని ట్యాబ్‌లోని ఆ యాప్‌లో టైప్ చేస్తే పూర్తి స్థాయి సమాచారంతో ఓపెన్ అవుతుంది. అప్పుడు పాఠాలను మరోకసారి వినే అవకాశం ఉంటుంది.
- **ఏపీ ఈ- పాఠశాల యాప్:** రాష్ట్రంలోని వివిధ పాఠశాలల్లోని కొంత మంది నిపుణులను విద్యాశాఖ ఎంపిక చేసి వారితో తెలుగు, ఇం గ్లిషు, హిందీ సబ్జెక్టులకు సంబంధించిన పాఠా లను రికార్డు చేసి వీడియోలను తయారు చేశారు. ఆ వీడియోలు అన్ని ఈ- పాఠశాల యాప్‌లో ఉన్నాయి. పాఠాలు అర్థం కాక పోతే మరి మరి చూసుకునే అవకాశం ఉంది.


ట్యాబ్‌లో సరికొత్త యాప్స్

ట్యాబ్‌లు పంపిణీ చేశాం



ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యా ర్థులకు అందించాము. ఎస్‌డీ కార్డు మాత్రం రావాలి ఉంది. అదివస్తే అన్ని ట్యాబ్‌లకు ఇన్‌స్టాల్ మెంట్ చేసి ఇస్తాము. ఈ ట్యాబ్‌లలో 7 యాప్‌లు ఉన్నాయి. విద్యార్థు లకు సాంకేతిక పరమైన విద్యనందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

– వెంకటరమణారెడ్డి, ఉప విద్యాధికారి, ఆదోని

బాగా అర్థమవుతుంది



స్కూల్‌లో డిజిటల్ విద్యావి ధానంతో విద్యను అందిస్తు న్నారు. చెప్పిన పాఠం అర్థం కాక పోతే మ్యాన్‌వల్‌గా రాసి చూపి స్తున్నారు. పాఠాలను ఆడియో లు, వీడియోల ద్వారా వినే అవకాశం కల్పించారు. ఏద్దైనా అసైన్‌మెంట్ ఉంటే వాటిని ఇంటి దగ్గరు చూసుకుని నేర్చుకునేందుకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌ల ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

–ఉరుకుందమ్మ, విద్యార్థిని, పురపాలక ఉన్నత పాఠశాల, ఆదోని

విద్యార్థులు పాఠ్యాంశాలను మరిచిపోరు



విద్యార్థులకు అర్థం కాక పోతే వీడియోల రూపంలో ఉన్న పాఠ్యంశాన్ని చూపిస్తాము. ప్రాక్టికల్‌గా వారికి చూపించ లేము కనుక వీడియోల ద్వారా చూపించడంతో బాగా అర్థం చేసుకుంటారు. అప్ప టికి అర్థం కాక పోతే మ్యాన్‌వల్‌గా రాసి చూపిస్తాము. అర్థం కాని పాఠాలను తిరిగి వారికి రివిజన్ చేసి చూపించడం ద్వారా వారు మరచి పోలేరు. ప్రాక్టికల్‌గా పాఠం యొక్క సారాంశం వారికి అర్థం అవుతుంది.

– సుశీలమ్మ, ఉపాధ్యాయిని, పురపాలక ఉన్నత పాఠశాల, ఆదోని

యార్డుకు భారీగా మిర్చి దిగుబడులు


రైతులు అమ్మకానికి తెచ్చిన మిర్చి దిగుబడులు

ఆదోనిఅర్బన్: ఆదోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో బుధవారం రైతులు అమ్మకానికి మిర్చి దిగుబడులను భారీగా తరలించారు. 25 మంది వ్యాపారులు మిర్చి దిగుబడుల క్రయ, విక్రయాలకు టెండర్ వేశారు. 2,208 సంచులు అమ్మకానికి రైతులు తీసుకొచ్చారు. ఇందులో గరిష్ట ధర క్వింటానికి రూ.21 వేలు, మధ్య ధర రూ.18,289, కనిష్ట ధర రూ.4089గా నమోద య్యింది. మిర్చిలో రకాల ప్రకారంగా ధరలు నమో దయ్యాయి. బ్యాడిగ రకం గరిష్ట ధర రూ.18 వేలు, కనిష్ట ధర రూ.7909, కడ్డీబ్యాడిగి రకం గరిష్ట ధర రూ.21 వేలు, కనిష్ట ధర రూ.9,999, డీలక్స్ రకం గరిష్ట ధర రూ.14,299, కనిష్ట ధర రూ.4868, లల్లీ రకం గరిష్ట ధర రూ.11,685, కనిష్ట ధర రూ.6501, తేజ రకం గరిష్ట ధర రూ.19,050, కనిష్ట ధర రూ.14,589, సింగింట రకం గరిష్ట ధర రూ.16 వేలు, కనిష్ట ధర రూ.6,399, తాలు రకం గరిష్ట ధర రూ.19,050, కనిష్ట ధర రూ.4,089, డీడీ రకం గరిష్ట ధర రూ.12,629, కనిష్ట ధర రూ.5 వేలు, సూపర్-10 రకం గరిష్ట ధర రూ.17,222, కనిష్ట ధర రూ.6 వేలు, 5531 రకం గరిష్ట ధర రూ.14,222, కనిష్ట ధర రూ.6311 పలికింది.

పారదర్శకంగా ఓటర్ల జాబితా


మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ

ఆదోనిరూరల్: పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించామని ఆదోని ఎన్నికల అధికారి, సబ్‌కలె క్టర్ శివనారాయణశర్మ అన్నారు. బుధవారం సబ్‌కలె క్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓటర్ల జాబి తాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమా వేశం నిర్వహించారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖా స్తులు, రాజకీయ పార్టీలు సూచించిన ఫిర్యాదులు, పత్రికల్లో వచ్చిన వ్యతిరేక వార్తలను పరిగణనలోకి తీసుకొని ఓటర్ల తుది జాబితాను రూపొందించామని వివరించారు. జాబితాపై ఏదైనా సందేహాలు ఉంటే తమదృష్టికి తీసుకొని రావాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో తహసీ ల్దార్, ఏఈఆర్ఓ వెంకటలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ రజనీకాంత్‌రెడ్డి, ఎన్నికల ఉప తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మారెమ్మ దేవర


అమ్మవారిని దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ మండల నాయకులు

కోసిగి: మండల పరిధిలోని చిర్తనకల్లు గ్రామంలో గ్రామ దేవతలు మారెమ్మ, దేవమ్మల దేవర ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి దేవతా విగ్రహాలను గ్రామంలో మేళతాళాలు, డప్పువాయిద్యాలతో పురవీధుల గుండా ఊరేగిం పుగా ఆలయం చెంతకు తీసుకొచ్చి కొలువు చేశారు. కుంకుమార్చన, ఫలపుష్పాలంకరణలు గావించి మహా మంగళ హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేపట్టారు. బుధవారం వేకువ జామున నుంచి గ్రామంలో ప్రతి ఇంటి నుంచి కలశాలతో ఊరేగిం పుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఉత్సవాలకు వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ పి.మురళీ మోహన్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెట్టన గౌడ, జగదీష్ స్వామి, గ్రామ సర్పంచ్ పాటిల్ ఈరన్న, మూగ లదొడ్డి సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

కిరాణా దుకాణం దగ్ధం - రూ.5 లక్షల ఆస్తి నష్టం

ఆస్పరి: మండలంలోని హలిగేర గ్రామంలో మంగళ వారం రాత్రి రోసమ్మ అనే మహిళకు చెందిన కిరాణ దుకాణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. దీంతో రూ.5 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితు రాలు వాపోయారు. రోసమ్మ మంగళవారం రాత్రి 8 గంటలకు దుకాణానికి తాళం వేసి తర్వాత ఇంట్లో నిద్రించింది. అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో షాపు నుంచి పొగలు రావడంతో చుట్టు పక్కల వారు గమనించి కేకలు వేశారు. గ్రామస్తులు మంట లను ఆర్పేందుకు ప్రయత్నించినా వీలుకాలేదు. ఆదోని నుంచి అగ్నిమాపక కేంద్రం వచ్చేలోపు దుకాణంలోని సరుకులన్నీ కాలి బూడిదయ్యాయి. నగదు రూ.లక్షతో పాటు మొత్తం రూ.5 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితురాలు తెలిపారు. సర్పం చ్ లింగమ్మ సమాచారం ఇవ్వడంతో వీఆర్‌ఓ రాజేశ్వరీ ఘటన స్థలాన్ని పరిశీలించి తహసీల్దార్‌కు తెలియజేశారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధితురాలు కోరుతున్నారు.

జగనన్నతోనే బీసీలకు ప్రాధాన్యత


మాట్లాడుతున్న బసినె విరూపాక్షి

హొళగుంద: ఎన్నికల సమయంలోనే చంద్రబాబు నాయుడు బీసీ జపం చేస్తారని, ఆ తర్వాత పట్టిం చుకోడని వైఎస్సార్‌సీపీ ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త విరూపాక్షి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బీసీలకు మంత్రి, ఇతర పదవులు ఇచ్చి వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు. బుధవారం హొళగుందలో ఆయన వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. తేరుబజారులో ఏర్పాటు చేసిన సమావే శంలో విరూపాక్షి మాట్లాడుతూ.. గతంలో 14 ఏళ్ల రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు చెప్పుకోవడా నికి ఒక్క పథకం కూడా లేదని కల్లబొల్లి మాటలు చెబుతున్న ఇలాంటి నేతను, పచ్చ మీడియాను నమ్మవద్దన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపిం చుకుందామని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకులు షఫివుల్లా, మారయ్య, ఈశా, పంపాప తి, దొడ్డబసప్ప, శేషప్ప, జనార్ధన్‌నాయుడు తదిత రులు పాల్గొన్నారు.

5న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

ఆస్పరి: మండలంలోని నగరూరు గ్రామంలో వెల సిన హజరత్ బాబా బడేసాహెబ్ తాత ఉరుసు సం దర్భంగా ఈ నెల 5వ తేదీన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు లక్ష్మీనా రాయణ బుధవారం తెలిపారు. పోటీల్లో గెలుపొం దిన వారికి మొదటి బహుమతి రూ.25 వేలు, రెం డో బహుమతి రూ.12 వేలు నగదు అందించ నున్నట్లు చెప్పారు. పోటీల్లో పాల్గొనే జట్లు ఎంట్రీ ఫీజు రూ.800 చెల్లించి ఈ నెల 4వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్ 95734 15815, 63008 51615 నంబర్లను సంప్రదించాలన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం

- ఆధారాలు లేని ఆరోపణలు చేయొద్దు
- ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ఆదోనిరూరల్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం తథ్యమని ఆదోని ఎమ్మెల్యే సాయిప్ర సాద్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి నీకే టీడీపీ టికెట్ రావాలని, నీపై నేను గెలవాలని కోరుకుంటు న్నానని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడును ఉద్దేశిం చి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే స్వగృహంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు మంగళవారం తనపై చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవ న్నారు. ఆయన కాళ్లకు ఆయనే మొక్కుకుని తనే గ్రేట్ అని అనుకునే స్వభావం కలవాడని ఎద్దేవ చేశారు. నీ చరిత్ర ఏమిటో నాకు, ఆదోని నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసునని చెప్పారు. 2009లో నాపై నీవు (టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు) గెలి చావని ఆనందపడ్డావని, ఆ రోజు రీకౌంటింగ్ పెట్టిం చి ఉంటే నేనే గెలిచేవాడినని చెప్పారు. అప్పుడు ఓ ముస్లిం అభ్యర్థి వల్ల ఓట్లు చీలాయని, చాలా తక్కువ మెజార్టీతో ఓడిపోయానని, దానిని ఆసరాగా తీసుకొని మాట్లాడుతున్నావన్నారు.

వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి..

అధికారంలో ఉన్నా సహనంతో ఉన్నామని.. రెచ్చగొట్టే మాటలు మాట్లాడొద్దని, నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిద న్నారు. టీడీపీ టికెట్ గుడిసె క్రిష్ణమ్మకు ఇచ్చిన ప్పుడు నీవు చేసిన అరాచకయాలు, ఆమె ఓటమికి కూడా నీవే కారణమన్న విషయం మీ కార్యకర్తలకు కూడా తెలుసని చెప్పారు. 2004 ఎన్నికల్లో చంద్ర బాబునాయుడు నీవు అవినీతిపరుడు అని తెలిసే నీకు టికెట్ ఇవ్వలేదని, నీ అవినీతి బాగోతం ప్రజలకు తెలుసునని చెప్పారు. వందశాతం ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన గడ పకు అందించిన ఘనత తమ అధినేత జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రజల మద్దతు వైఎ స్సార్సీపీకే మెండుగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలుపొంది మరలా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూ దన్, పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, మార్కెట్ యార్డు చైర్మన్ మజర్‌అహ్మద్, కౌన్సిలర్లు, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

వేరుశనగ గ్రేడింగ్ ఆపాలి

ఆదోనిరూరల్: వేరుశనగ టెండర్ ఫారం వచ్చిన తర్వాత గ్రేడింగ్ చేయడం ఆపాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వెంకటేశులు కోరారు. బుధవారం ఆదోనిలోని వ్యవసాయ మార్కెట్ కమి టీలోని అసిస్టెంట్ సెక్రటరీకి రైతుసంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కర్నూలు, ఎమ్మిగనూరు మార్కెట్‌లలో లేని పద్ధతి ఆదోనిలోనే ఉందని, వ్యాపారులు రైతులను తీవ్రంగా దోపిడీ చేస్తున్నా రన్నారు. ఈ సమస్యపై గతంలోనే అధికారుల దృ ష్టికి తీసుకెళ్లినప్పటికీ అలాగే కొనసాగుతుందని చెప్పారు. ఇలాంటి పద్ధతిని వెంటనే ఆపాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.లింగన్న, రైతుసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కె.శేఖర్, అయ్యప్ప, రైతు సం ఘం మండల నాయకులు హనుమంత్‌రెడ్డి, అబ్బాస్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య


భారతి మృతదేహం

హొళగుంద: హొళగుంద పోలీస్ స్టేషన్ పరిధిలోని నెరణికి గ్రామంలో బుధ వారం భారతి (27) వివాహిత అనుమా నాస్పద స్థితిలో మృతి చెందింది. ఆమె బుధ వారం మధ్యాహ్నం ఇం ట్లో ఉరికి వేలాడుతూ కనిపించడంతో భర్త రాజశే ఖర్ గౌడ్, బంధువులు చికిత్స నిమిత్తం ఆలూరు ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు భారతి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. భారతికి ముగ్గురు సంతానం ఉన్నారు. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ శ్రీనివాసులు, పోలీసులు ఆలూరు ఆస్పత్రికి వెళ్లి విచారిస్తున్నారు. భారతికి 11 ఏళ్ల క్రితం వివాహమైందని ఆమె మృతికి కార ణాలు తెలియరాలేదని ఏఎస్ఐ వెల్లడించారు.

జన ఔషధి కేంద్రాన్ని వినియోగించుకోండి


మందులు అందజేస్తున్న దృశ్యం

కౌతాళం: ప్రతి ఒక్కరూ జన ఔషధి కేంద్రాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కౌతాళం సహకార పరపతి సంఘం అధ్యక్షుడు దాట్ల కృష్ణంరాజు కోరారు. స్థానిక సహకార పరపతి సంఘం కార్యాలయంలో భారతీయ జన ఔషధి కేంద్రాన్ని సింగిల్ విండో మాజీ అధ్యక్షులు వీరసేన రెడ్డి, ఉరుకుంద ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరా జ్‌గౌడ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రహ్లాదాచా రితో కలిసి బుధవారం ప్రారంభించారు. కృష్ణంరాజు మాట్లాడుతూ ఇక్కడ తక్కువ ధరలకు అన్ని రకాల రోగాలకు సంబంధించిన మందులు లభిస్తాయని చెప్పారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. నాబార్డు ఆధ్వర్యంలో కేంద్రం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కేంద్రం గురించి నాబార్డు సూపర్‌వైజర్ విజయ్‌భాస్కర్, బసవరాజు మాట్లా డుతూ తక్కువ ధరలకు మందులు ఇచ్చేందుకు ఇలాం టి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రైతులు తమకు కావలసిన ఎరువులను సహకార సం ఘంలోనే తీసుకోవాలని సూచించారు. ఆదోని కేడీసీసీ బ్యాంకు మేనేజర్ మహబూబ్‌బాషా, కౌతాళం సీఈఓ వెంకటేష్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, ఉప్పరహాల్ ఏకాంబర్‌రెడ్డి, భీమన్నగౌడ్, దాట్ల సుబ్బారాజు, రాఘ వేంద్రరెడ్డి, రొడూరు సర్వారెడ్డి, సుధాకర్‌రెడ్డి, సామి రెడ్డి, బదినేహాల్ నాయకుడు వీరభద్రగౌడ్, ఉప సర్పం చ్ తిక్కయ్య, భీమేష్, అబ్దుల్ సమద్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి


మాట్లాడుతున్న వరప్రసాద్

కౌతాళం: ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను ఆధిరోహిం చాలని ఎంఈఓ వరప్రసాద్, ఆలూరు జూనియర్ కళ శాల ప్రిన్సిపాల్ శంకర్‌ప్రసాద్ ఆకాంక్షించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం ప్రిన్సి పాల్ సంతోష్‌కుమార్ అధ్యక్షతన బుధవారం జరిగిం ది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అధితులుగా హాజరైన వారు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియెట్ దశ ఎంతో కీల కమైనదని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువును కొన సాగిస్తే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకుంటార న్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే విజయం సులువవుతుందని చెప్పారు. త్వరలో జరిగే ఫైనల్ పరీ క్షల్లో ప్రణాళికబద్ధంగా చదివి మంచి ఉత్తీర్ణత సాధిం చాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అధ్యాప కులు, ఎన్ఎస్ఎస్ పీఓ శ్రీనివాసరెడ్డి, రవికుమార్, సం ధ్యారాణి, పరమేశ్వర్‌రెడ్డి, నరసింహులు, ప్రకాశ్‌రాజు, రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

రూ.30 వేలు చోరీ

ఎమ్మిగనూరురూరల్: పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ పక్కన బ్యాంక్ ఆఫ్ బరోడా నగదు విత్‌డ్రా పాయింట్‌లో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. నిర్వాహకుడు ఎల్లప్ప బుధవారం వచ్చి చూడగా తాళాలు పగులగొట్టి ఉండటంతో పట్టణ పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు వచ్చి పరిశీలిం చారు. టేబుల్ లాకర్‌లో ఉంచిన రూ.30 వేలు చోరీకి గురైనట్లు బాధితుడు వాపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఖాతాకు జమైన సొమ్ము తిరిగి అప్పగింత

తుగ్గలి: సాంకేతిక కారణాలతో ఇతరుల ఫోన్ ద్వారా తన బ్యాంకు ఖాతాకు జమైన సొమ్మును ఓ మహిళ తిరిగి అప్పగించింది. తుగ్గలికి చెం దిన గుత్తి రామాంజినమ్మకు పత్తికొండ ఎస్‌బీఐ శాఖలో ఖాతా ఉంది. ఖాతాకు లింక్ అయిన ఫోన్ నంబర్‌కు గత కొన్ని నెలలుగా సేవలు నిలిచి పోయాయి. తర్వాత అదే నంబర్‌ను కంపెనీ వారు పల్నాడు జిల్లా నరసరా వుపేటకు చెందిన జూటూరు రాంబాబుకు కేటాయించారు. ఆయన ఈ నెల 27న ఫోన్ నంబర్ ద్వారా తన ఖాతాకు ఇతరుల నుంచి రూ.77,500 వేయించుకున్నారు. అయితే ఖాతాలో నగదు జమ కాలేదు. బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా సొమ్ము కర్నూలు జిల్లా పత్తికొండ స్టేట్‌బ్యాంకులోని ఓ ఖాతాకు జమైనట్లు తెలిసింది. రాంబాబు బుధవారం పత్తికొండ ఎస్‌బీఐ అధికారులను కలవడంతో నగదు జమైన ఖాతాదారు అడ్రస్, ఆ గ్రామ వలంటీర్ వివరాలు ఇచ్చారు. వలంటీర్ కల్పన ద్వారా రామాంజినమ్మ ఖాతాలో డబ్బు జమైనట్లు గుర్తించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు మోహన్‌రెడ్డి, రాఘవరెడ్డి సాయంతో ఆమెను కలుసుకుని విషయం తెలి యజేయగా రామాంజినమ్మ డబ్బును తిరిగిచ్చారు. రెండు ఖాతాలకు ఒకే ఫోన్ నంబర్ లింక్ కావడంతో డబ్బులు రామాంజినమ్మ ఖాతాలో జమై నట్లు తెలిసింది. సొమ్మును తిరిగి ఇచ్చిన రామాంజినమ్మను స్థానిక నాయ కులు అభినందించారు.